క్లుప్తంగా

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



అభయాంజనేయ స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

శృంగవరపుకోట: మండలంలోని తిమిడి గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ వ్యవస్థాపకులు కచ్చాల కృష్ణమూర్తి దంపతుల నేతృత్వంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం చేశారు. స్వామి వారిని జిల్లా బీసీ ఐక్యవేదిక కన్వీనర్ గొట్టాపు చిన్నంనాయుడు, జిల్లా కొప్పల వెలమ సంఘం అధ్యక్షుడు బొత్స వర ప్రసాదరావు, వసి, తిమిడి గ్రామాల సర్పంచ్ లు ఒబ్బిన పార్వతి, త్రినాథమ్మ, ఉపసర్పంచ్ బర్ల స్వామినాయుడు దర్శించుకున్నారు.

సర్టిఫికెట్ల పంపిణీ



శిక్షణ పూర్తయిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ట్రైనర్లు

శృంగవరపుకోట: 'సమర్థ్' పథకం ద్వారా స్థానిక టీచర్స్ కాలనీలోని కౌముది ఎగ్జామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కేంద్రంలో కెపాసిటీ బిల్డింగ్ ఇన్ టెక్స్‌టైల్స్ సెక్టార్‌లో కొద్దిరోజులుగా 46 మంది మహిళలు శిక్షణ తీసుకున్నారు. శిక్షణ పూర్తికా వడంతో మహిళలకు బుధవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ట్రైనర్ ఎం.మణి, డి.సూర్యారావు,తదితరులు పాల్గొ న్నారు.

ప్రబల రాటలు తరలింపు



రాటలను వల్లంపూడికి తరలిస్తున్న గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు

వేపాడ: వల్లంపూడి గ్రామదేవత పైడితల్లమ్మ పండగకు ప్రబల రాటలు వేసేందుకు బుధ వారం దబ్బిరాజుపేటలో ఒక టేకు చెట్టు, వేపాడలో ఒకటి కొట్టారు. వాటికి గ్రామపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు పూజలు చేసి, డప్పు వాయిద్యాలతో గ్రామానికి తరలించారు.ఈ రాటలతో అమ్మవారికి ప్రబలు కట్టనున్నామని గ్రామపెద్దలు తెలిపారు.

కథలు చదవాలి



విద్యార్థులకు నీతికథలు చెబుతున్న లైబ్రేరియన్ శ్రీధర్

శృంగవరపుకోట: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక శాఖా గ్రంథాల యంలో విద్యార్థులకు లైబ్రేరియన్ శ్రీధర్ బుధవారం నీతి కథలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు నీతికథల పుస్తకాలను చదవాలని సూచించారు. విద్యార్థులకు పుస్తకాలు అంద జేసి వారితో చదివించారు. అలాగే విద్యార్థు లకు చెస్, క్యారమ్స్ ఆటల నియమాలను వివ రించారు. వివిధ పాఠశాలలకు చెందిన 29 మంది విద్యార్థులు హాజరయ్యారు.

నేటి నుంచి వేసవి జ్ఞాన శిక్షణ శిబిరం

చీపురుపల్లి: విద్యార్థులు, యువతలో విజ్ఞానం పెంపొందిస్తూ మానసిక వికాసం అభివృద్ధి చేయడంలో భాగంగా నెల రోజుల పాటు సుపథ వేసవి జ్ఞాన శిక్షణా శిబిరం నిర్వహించ నున్నట్లు సుపథ స్వచ్ఛంద సేవా సంఘం ప్రతినిధులు మిరియాల కృష్ణారావు, సీహె చ్.శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఈ శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రోజూ ఉదయం యోగా, నైతిక విలువలు, పద్య పఠనం, శ్లోకపఠనం, దేశభక్తి గేయాలు, వ్యాసరచన, ప్రశ్నోత్తర రామాయణం, క్విజ్, చిత్రలేఖనం, వేదగణితం అంశాల్లో నిపుణుల తో శిక్షణ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. సుపథ స్వచ్ఛంద సేవా సంఘం సౌజన్యంతో నిర్వహి స్తున్న ఈ శిబిరంలో శిక్షణ పొందేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక సాయం కోసం ఎదురు చూపులు..!

- ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15వేలు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి
- కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా అమలు కాని పథకం
- వాహన మిత్ర పథకం ద్వారా ఏడాదికి రూ.10 వేల సాయం అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం



కోమటిపల్లి కూడలిలోని ఆటో స్టాండ్

దత్తిరాజేరు: అధికారం కోసం బూటకపు హామీలు ఇవ్వడం... ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిం చడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకు తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదనడంలో అతిశ యోక్తి కాదు. ఎన్నికలకు ముందు ఒక మాట, తర్వాత మరో మాట చెప్పడం, వర్గాల వారీగా ప్రజలకు హామీ లు ఇచ్చి ఆకట్టుకోవడం...అధి కారం చేజిక్కిన తర్వాత వాటిని అటకెక్కించడంలో ఆయనకు సాటి మరెవ్వ రూ రారని ప్రజలు చర్చిం చుకుంటున్నారు. చంద్రబాబు చెప్పిన మాయమా టలకు అన్ని వర్గాల ప్రజల మాదిరిగానే తామూ మోస పోయా మని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఆటో,ట్యాక్సీ, లైసెన్స్ కలిగిన లారీ, ట్రిప్పర్ డ్రైవర్లకు ఏటా రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రమాద బీమా, ఆరోగ్యబీమా కల్పిస్తామని, డ్రైవర్ల పిల్లలకు విద్యారుణాలు ఇప్పి స్తామని కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో పేర్కొంది. ఎన్నికల సమయంలో కూటమి నాయకు లు వీటిపై విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఈ హామీలు ఏవీ కార్యరూపం దాల్చ లేదు. ఇచ్చిన మాట ప్రకారం కనీసం ఆర్థిక సాయమైనా అందిం చాలని ఆటో డ్రైవర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు న్నారు. గజపతినగరం నియోజకవర్గం లోని దత్తిరాజేరు, గజపతినగరం, బొం డపల్లి, గంట్యాడ మండలాల్లో సుమారు 600 మంది వరకు ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. వీరంతా ప్రభు త్వం ఎప్పుడు ఆర్థికసాయం చేస్తుందా అని ఎదురు చూస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో భరోసా

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆటో డ్రైవ ర్లకు వాహన మిత్ర పథకం ద్వారా ఏటా రూ.10 వేల సాయం అందించేది. అలాగే ప్రమాదవశాత్తు డ్రైవర్లు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు రూ.10లక్షలు బీమా అందించే వారు .అలాగే వాహనాల కొనుగోళ్లకు రూ.3 లక్షల వరకు వడ్డీ రాయితీతో బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించే వారు. ప్రభు త్వం అందించిన రూ.10 వేల ఆర్థిక సహాయం ఆటో మరమ్మతులు, ఇన్సూ ్యరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వంటి అవస రాలకు ఉపయోగపడేవి.

మాట నిలబెట్టుకోవాలి



ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అం దిస్తామని 2019 ఎన్నికలకు ముందు పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హహన మిత్ర పథకం పేరిట ఏటా ఆర్థిక సహాయం అందించారు. జగన్ మోహన్‌రెడ్డిలా సీఎం చంద్రబాబు కూడా మాట నిలబెట్టు కోవాలి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాదిరిగానే కూటమి ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి.

– శీర లక్షణ ఆటో డ్రైవర్, కోమటిపల్లి

రూ.15 వేలు ఇవ్వాల్సిందే..



రోజంతా కష్టపడి ఆటో నడిపినా రూ.300 నుంచి రూ.400 మిగలడం లేదు. కుటుంబ పోషణ కష్టంగా మారింది. పెరిగిన బీమా ప్రీమియం ,రోడ్డు ట్యాక్స్ కట్టుకోలేక ఇబ్బందు లు పడుతున్నాం. ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఇవ్వాల్సిందే.

ఏ.రాంబాబు, ఆటో డ్రైవర్, దత్తిరాజేరు ఆటో స్టాండ్

బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేద్దాం



బాల్య వివాహాలకు అడ్డుకట్టవేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని బెజ్జిపురం యూత్ క్లబ్ ప్రతినిధి పద్మ అన్నారు. 'బాల్య వివాహాలకు వ్యతిరే కంగా మతపెద్దలు' కార్యక్రమంలో భాగం గా లక్కిడాం గ్రామంలో బుధవారం అవగాహన కల్పించారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరిం చారు. ఆడ పిల్లలకు చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల ప్రసవ సమయంలో ఇబ్బంది పడతార ని,అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా చదివిం చాలని సూచించారు. అనంతరం బాల్య వివాహాల నియంత్రణకు తమ వంతు కృషి చేస్తామని గ్రామ స్తులతో ప్రతిజ్ఞ చేయించారు. మహిళా సంరక్షక కార్యదర్శి జి.ఈశ్వరి ఏఎన్ఎం స్వప్న, అంగన్‌వాడీ కార్యకర్తలు భవాని, రత్నం, తదితరులు పాల్గొన్నారు. – గంట్యాడ

అక్షయ తృతీయ పూజలు



అక్షయ తృతీయ సందర్భంగా దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అర్చకులు దూసి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి బుధ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులతో అమ్మవారికి విశేష కలశ పూజలు, పంచామృతాభిషేకాలు చేయించారు. -బొండపల్లి

ఘనంగా ముత్యాలమ్మ ఆలయ ప్రతిష్ఠోత్సవం



గంట్యాడ: ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

గంట్యాడ: పెదవేమలి గ్రామంలో ముత్యాలమ్మ ఆలయ ప్రతిష్ఠోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించా రు. పురోహితులు గ్రామస్తులతో ప్రత్యేక పూజలు చేయించి, అమ్మవారి విగ్రహాన్ని ఉదయం 10 గంటలకు ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఎంపీటీసీ పొటుపురెడ్డి భవాని, సర్పంచ్ వర్రి పాపునాయుడు, గ్రామ పెద్ద లు పాల్గొన్నారు.

మర్రివలసలో...

దత్తిరాజేరు: మండలంలోని మర్రివలస గ్రామంలో దుర్గాదేవి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు రెండో రోజు బుధవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు రవిస్వామి, రాజేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఉదయం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నా మని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

3 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరం

చీపురుపల్లి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మే 3వ తేదీ నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని నిర్వ హించనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు స్వరూప్, మురళి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. షటిల్, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. 6 నుంచి 16 సంవత్సరాల వయస్సు గల బాల, బాలిక లు అర్హులని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీగా సన్యాసిరావు



సన్యాసిరావు

శృంగవరపుకోట: పట్టణానికి చెందిన హనుమాలశెట్టి సన్యాసి రావు జిల్లా కాంగ్రెస్ పార్టీసెక్రటరీగా నియ మితులయ్యారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు ఎం.విద్యాసాగర్ సన్యాసిరావుకు నియా మక పత్రాలు అందించారు. నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సన్యాసిరావు తెలిపారు.

వర్షంతో ఉపశమనం



వేపాడలో కురుస్తున్న వర్షం

వేపాడ: ఉక్క పోతతో అల్లాడుతున్న మండల ప్రజలకు బుధవారం ఉదయం ఈదురు గాలులతో కురిసిన వర్షం ఉపశమనం కలిగిం చింది. ఈ వర్షం నువ్వు పంటకు మేలు చేస్తుం దని, వేసవి దుక్కులకు ఎంతో ఉపయోగపడ నుందని రైతులు చెబుతున్నారు.

సమ్మె విజయవంతం చేయండి

విజయనగరం గంటస్తంభం: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో కార్యకర్తలతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడు తూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. అనంతరం సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్క రించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టీవీ.రమణ, ఎ.జగన్ మోహ నరావు, తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు



మాట్లాడుతున్న డీఎస్పీ భవ్య రెడ్డి

బొండపల్లి: భారత రాజ్యాంగం ప్రకారం పౌరులం దరికీ సమాన హక్కులు ఉన్నాయని, వాటిని కాపా డాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బొబ్బిలి డీఎస్పీ భవ్య రెడ్డి అన్నారు. పౌరహక్కుల దినోత్స వాన్ని పురస్కరించుకుని బి.రాజేరు గ్రామ సచివాలయ ఆవరణలో బుధవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భం గా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలంతా ఐకమత్యం గా ఉంటూ తగాదాలకు దూరంగా ఉండాలన్నారు. అనవసర విషయాల్లో జోక్యం చేసుకుని కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. పౌరుల హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరంగా చర్యలు తప్ప వని హెచ్చరించారు. అలాగే చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. గజపతినగరం సీఐ జి.ఏ.వి.రమణ, బొండ పల్లి ఎస్ఐ యు.మహేష్, స్థానిక సర్పంచ్ ఈ.కృష్ణ పాల్గొన్నారు.

'కిశోరి వికాసం' విజయవంతం కావాలి



మాట్లాడుతున్న పీఓ ఉమాభారతి



శిక్షణకు హాజరైన అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వివిధ శాఖల సిబ్బంది

బొండపల్లి: గ్రామాల్లో బాల,బాలికల కోసం 'కిశోరి వికాసం' పేరుతో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తర గతులను విజయవంతం చేయాలని ఐసీడీఎస్ పీఓ కె.ఉమా భారతి కోరారు. 'కిశోరి వికాసం' కార్య క్రమం నిర్వహణపై అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అయిదు శాఖల సిబ్బందికి బుధవారం స్థానిక వెలుగు సమాఖ్య సమావేశ మందిరంలో శిక్ష ణ ఇచ్చారు. ఈసందర్భంగా పీఓ ఉమాభారతి మాట్లాడుతూ గ్రామాల్లో 11 నుంచి 18 ఏళ్ల వయస్సు లోపు బాల,బాలికలను గుర్తించి. వారం దరికీ వారానికి రెండు రోజులు విజ్ఞాన తరగతులు నిర్వహించాలని సూచించారు. ఎంపీడీఓ కె.తుల సీనాథ్, వెలుగు ఏపీఎం కె.పెంటం నాయుడు, దేవు పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి శర్మిష్ఠా, ఐసీడీఎస్ సూప ర్‌వైజర్లు కృష్ణవేణి , ప్రమీల, జానకి పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ..



దుస్తులు పంపిణీ చేస్తున్న వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముల్లపూడి సుభద్రాదేవి

విజయనగరం: వనితా వాకర్స్ క్లబ్ పోర్ట్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం నేపథ్యం లో స్థానిక కోట జంక్షన్‌లో రిక్షా కార్మికులకు తువ్వాళ్లు, కూరగాయలు విక్రయిస్తే మహిళలు, పారి శుధ్య కార్మికులకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవ ర్నర్ ముల్లపూడి సుభద్రాదేవి మాట్లాడుతూ..సమా జం కోసం నిరంతరం కష్టించి పనిచేసే కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సం స్థలు కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.అ చ్చిరెడ్డి, వాకర్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ కొత్తలి ఎర్రి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చందన స్వామి అవతారంలో వేంకటేశ్వరుడు



బొబ్బిలి పట్టణంలోని కంచర వీధిలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో చందనోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం సింహాచలే శునికి విశాఖలోని సింహాచలంలో చేసిన చందనోత్సవానికి సమాంతరం గా బొబ్బిలిలోని ఈ ఆలయంలో స్వామి వారికి చందనం పూసి అలంక రణ చేశారు. దీంతో భక్తులు తన్మ యత్వం చెందారు. స్వామిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

– బొబ్బిలి

దళితుల ఇళ్లలో అంబేడ్కర్ చిత్రపటం ఉండాలి

- మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ



అంబేడ్కర్ విగ్రహం వద్ద క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న లోగిశ రామకృష్ణ

చీపురుపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటం ప్రతీ దళితుడి ఇంటి లో ఉండాలని రాష్ట్ర మాలమహానాడు ప్రధాన కార్య దర్శి లోగిశ రామకృష్ణ అన్నారు. పట్టణంలోని అం బేడ్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు నాయకు లు, కార్యకర్తల సమావేశం బుధ వారం నిర్వహిం చారు. అతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం అంబేడ్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగంలో దళితులకు హక్కులు, రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే ఇప్పుడు దళితులు స్వేచ్ఛగా జీవిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాలు దళితులను కేవలం ఓటు బ్యాంకు మాదిరిగా చూస్తున్నాయే తప్ప ఎలాంటి సంక్షేమం అందడం లేదన్నారు. ఎస్సీలను ఏ,బీ,సీలుగా వర్గీకరించడం దారుణమ న్నారు. భవిష్యత్‌లో దళితులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు తొలగిం చేందుకు రాజకీయ నాయకులు అంతా ఒక్కటవుతారని, మాలల అం తా ఒక్కటిగా నిలబడి ఎదుర్కొనాలన్నారు. అనం తరం అంబేడ్కర్ చిత్రపటాలతో ముద్రించిన క్యాలెండర్‌లను ఆవిష్క రించారు. అలాగే నియో జకవర్గ మాలమహానాడు అధ్యక్షుడిగా సబ్బి సోనియాను నియమిస్తున్నామని చెప్పారు. మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి చీడి రామకృ ష్ణ, జిల్లా కార్యదర్శులు దేవర సంతోష్, లోగిశ లక్ష్మణరావు, లోగిస సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కివరపు రాజు, దమరసింగి రామారావు, కె.వి.ఆ ర్.సత్యనారాయణ, కె.భీమరాజు, సబ్బి త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు



రామారావు, పార్వతి దంపతులను సన్మానిస్తున్న ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ , సిబ్బంది

వేపాడ: ఏ రంగంలో అయినా ఉద్యోగులకు వారు అందించే సేవలతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందని ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ చిరంజీవి వెంకటేష్ అన్నారు. స్థానిక ఏపీజీవీబీలో క్యాషియర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన బి.రామారావును బుధవారం సాయంత్రం మేనే జర్ సునీత ఆధ్వర్యంలో సన్మానించారు. ఈసంద ర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ రామారావు తన 42 ఏళ్ల సర్వీసులో ఎక్కడా చిన్న రిమార్కులే కుండా బాధ్యతలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఆయన్ని మిగతా సిబ్బంది ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. బ్యాంకు సిబ్బంది అరుణ్‌కుమార్, చంద్రబాబునాయుడు, మహేష్, ఐరెక్స్ చానల్ మేనేజర్ మాధవరావు, ఇతర బ్రాం చ్‌ల సిబ్బంది ఉదయ భాస్కర్, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు అవగాహన కల్పించండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసీడీపీఓ తవిటి నాయుడు

విజయనగరం ఫోర్ట్: కిశోర బాలికల్లో వచ్చే శారీరక మార్పులపై వారికి అవగాహన కల్పించాలని విజయనగరం అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఏసీడీపీఓ బి. తవిటినాయుడు తెలిపారు. బుధవారం స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఏఎ న్ఎంలు, ఆశ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత బారిన పడకుండా ఉండవచ్చనే విషయాన్ని బాలికలకు తెలియజేయాలన్నారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమువు తాయని తెలిపారు. కార్యక్రమంలో టీపీఆర్ఓ ఓ. సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే ఉపేక్షించం

విజయనగరం క్రైమ్: పేకాట, కోడిపందాలు నిర్వహిస్తే ఉపేక్షించమని ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. విజయనగరం అయ్యన్నపేటలో ఓ విశ్రాంతి భవనం లో పేకాటాడుతున్న వారిపై వన్‌టౌన్ సీఐ శ్రీనివాస్, క్రైమ్ ఎస్సై సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం దాడులు చేపట్టారన్నారు. ఈ సం దర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నాలుగు నెలల వ్యవధిలో పేకాటాడుతున్న 522 మందిపై కేసులు నమోదు చేసి రూ. 17 లక్షల నగదు సీజ్ చేశామన్నారు. అలాగే కోడి పందాలు ఆడుతున్న 145 మందిపై కేసులు నమోదు చేసి 65 కోడి పుంజులు, లక్షా 16 వేల నగదు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

శ్రీశ్రీ రచనలు సమాజానికి మేలుకొలుపు

బొబ్బిలి: శ్రీశ్రీగా సాహితీ లోకంలో విలసిల్లిన భావ కవి శ్రీరంగం శ్రీనివాసరా వుకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఘన నివాళులర్పించారు. స్థానిక వాసు జూనియర్ కళాశాలలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. విజయగౌరి, కృష్ణదాసు, ఆనెం శ్రీనివాసులు, ఎస్వీ రమణమూర్తిలు శ్రీశ్రీ జయంతిని ఘనంగా నిర్వ హించారు. అలాగే స్థానిక కారుణ్య ఫౌండేషన్ కార్యాలయంలో జేసీ రాజు ఆధ్వ ర్యంలో శ్రీశ్రీ 115వ జయంతిని నిర్వహించారు. శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన రచనలను కొనియాడారు.